క్లుప్తంగా

మొక్కల పెంపకంతో ఆరోగ్యం



పిడుగురాళ్ల: మొక్కల పెంపకం వల్ల ఆరోగ్యవంత సమాజం సాధ్యమవుతుందని పిడుగురాళ్ల ఆర్‌పీఎఫ్ సీఐ ఏడుకొండలు చెప్పారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఆర్‌పీఎఫ్ స్టేషన్ వద్ద ఆర్‌పీఎఫ్ 40వ రేజింగ్ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆర్‌పీఎఫ్ సీఐ కె.ఏడుకొండలు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఒక్క మొక్కనైనా నాటాలని సూచించారు. రైలు ప్రయాణాలతో జాగ్రత్తలు తీసుకోవాలని, ఏదైనా ఇబ్బంది తలెత్తితే 139కి కాల్ చేయాలని వివరించారు. కార్యక్రమంలో ఆర్‌పీఎఫ్ సిబ్బంది వి.శ్రీనివాసరావు, మోహన్ రెడ్డి, ఎ.సురేష్, పి.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



పిడుగురాళ్ల: జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు పిడుగురాళ్ల ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఎస్టీయూ భవనంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు పిడుగురాళ్ల పట్టణం, మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె.కోటేశ్వరరావు, ఎస్టీయూ పల్నాడు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎల్‌వీ రమారెడ్డి, యు.చంద్రజిత్ యాదవ్ పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్‌లో విద్యార్థుల ప్రతిభ



పిడుగురాళ్ల: పట్టణంలోని నారాయణ స్కూల్ విద్యార్థులు స్కూల్ గేమ్స్ క్రీడలలో రాణించినట్లు పీఈటీ వై.వెంకటేష్ తెలిపారు. స్కూల్ గేమ్స్ రన్నింగ్‌లో తేజస్వి, యోగాలో పి.ముస్కరిబేగం, ఖోఖోలో డి.స్నేహ చంద్రిక, చెస్‌లో ఎస్.తమన్ శ్రీఆదిత్య, బాడ్మింటన్‌లో పి.శివబాలాజి, ఎస్.దీప్తి శ్రావ్య, జువేరియాత బస్సుమ్, ఎస్‌కే మహ్సన జమున్నీసా ఖోఖోలో తనుశ్రీ, కబడ్డీలో బి.మహేష్ ఎంపికైనట్లు తెలిపారు. వీరు జిల్లా స్థాయికి ఎంపికయ్యారని, త్వరలో జిల్లాలో రాణించనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఏజీఎం యర్రం లక్ష్మరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు. కార్యక్రమంలో ఆర్ఐ హుస్సేన్, నరసింహారావు, జి. వెంకటేశ్వరమ్మ, ఎ.నాగమణి, ఎస్.శ్రీకాంత్ పాల్గొన్నారు.

సాగరమాత ఆలయంలో ప్రార్థనలు



విజయపురిసౌత్: మాచర్ల మండలం విజయపురిసౌత్‌లోని సాగర మాత ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసెఫ్ బాల సాగర్ ఆధ్వర్యంలో దివ్యబలి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నిర్వహించిన తేరు ప్రదక్షిణలో భక్తులు భారీగా పాల్గొన్నారు. భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా ఆలయానికి తరలిరావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి.

తెలంగాణ మద్యం పట్టివేత

మాచవరం: మోర్జంపాడు గ్రామంలో అక్రమంగా విక్రయిస్తున్న తెలంగాణ మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. గ్రామానికి చెందిన ముంగి వెంకటేశ్వర్లు అక్రమంగా తెలంగాణ మద్యం విక్రయిస్తున్నాడనే సమాచారం మేరకు దాడులు నిర్వహించగా, అతని వద్ద నుంచి 40 తెలంగాణ మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

ఎత్తిపోతల పథకం నిర్వహణకు నిధులు మంజూరు చేయాలి

నాదెండ్ల: గణపవరం ఎత్తిపోతల పథకం నిర్వహణకు నిధులు మంజూరు చేయాలని ఆయకట్టు రైతులు కోరారు. ఆదివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును కలిసి సమస్యలను వివరించారు. సొసైటీ మాజీ చైర్మన్ మాలెంపాటి లక్ష్మీనారాయణ, సాగునీటి సంఘాల మాజీ అధ్యక్షుడు రాయపాటి పెదరామయ్య మాట్లాడుతూ ఆయకట్టులో 1200 ఎకరాల భూమి ఉందని వివరించారు.

బాధరబందీ



కిరాణా షాపులో నిత్యావసర సరుకులు

- నింగినంటిన నిత్యావసరాల ధరలు
- నూనెల వెల సలసలా
- కూరగాయాలదీ అదే తీరు
- భారమైన సామాన్యుడి బతుకు



మార్కెట్‌లో కూరగాయలు

మాచర్ల రూరల్: సామాన్యుడి బతుకు భారమవుతోంది. బాధరబందీలై చిరుజీవులు విలవిల్లాడుతున్నారు. నిత్యావసరాలు, కూరగాయల ధరలు నింగినంటడంతో రోజుకు మూడు పూటలా కాదు కదా.. ఒక్కపూట కూడా కూరతో రుచికరంగా పట్టెడన్నం తినలేని దుస్థితి నెలకొంది. పచ్చడి మెతుకులూ కరువవుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మార్కెట్లో కంది పప్పు, ఉల్లిగడ్డలు, ముఖ్యంగా నూనె ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. కూరగాయల ధరలూ కొనలేని స్థాయికి చేరుకున్నాయి.

కాగుతున్న నూనె ధరలు

నూనె ధరలు సలసలా కాగుతున్నాయి. పది రోజుల క్రితం సన్‌ఫ్లవర్ నూనె లీటర్ రూ.110 ఉండగా, ఒక్కసారిగా రూ.140కి చేరుకుంది. పామాయిల్ రూ.95 నుంచి రూ.125కు పెరిగింది. దసరాకు పిండి వంటలు చేసుకుందామనుకున్న మధ్యతరగతి ప్రజలకు పెరిగిన నూనె ధరలు శరాఘాతంలా తగిలాయి.

పప్పు, దినుసులూ పెరిగే..

కిలో కందిపప్పు రూ.120 నుంచి రూ.140కి, కిలో కొబ్బరి రూ.150 నుంచి రూ.200కి పెరిగాయి. కొబ్బరికాయ ఒక్కింటికి రూ. 25 నుంచి రూ.35కు, ఉల్లిగడ్డలు కిలో రూ.35 నుంచి రూ.70 వరకు ఎగబాకాయి. వీటితోపాటు అల్లం, వెల్లుల్లి, మసాల దినుసులు, బియ్యం ధరలూ పెరిగాయి. కూరగాయల ధరలైతే సరేసరి. రూ.500 తీసుకుని మార్కెట్‌కు వెళ్తే కనీసం ఐదు రకాల కాయగూరలూ రావడం లేదని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన కూరగాయల ధరలు ఇలా (కిలోకు రూపాయల్లో)..

కూరగాయ	పాత ధర	కొత్త ధర
టమాట	25	60
బెండ	30	60
క్యారెట్	40	100
మిర్చి	40	110

ఏమీ కొనలేకున్నాం



పెరిగిన కూరగాయల ధరలతో ఏమీ కొనలేకపోతున్నాం. రూ.200 తీసుకొని వెళితే మూడు కిలోల కూరగాయలూ రావటం లేదు. టమాట కిలో రూ.60కు అమ్ముతున్నారు. ప్రతి కూరలో టమాట తప్పనిసరి. ధరలు ఇలా ఉంటే ఏం తినాలి? పచ్చడి మెతుకులూ తినలేని దుస్థితి దాపురించింది.

– తులసి, గృహిణి, మాచర్ల

దసరా పండగకూ పస్తులే



పెరిగిన నిత్యవసర ధరలతో దసరా పండుగకూ పస్తులు తప్పేట్టు లేవు. నూనె రూ.95 నుంచి రూ. 120కి పెరిగింది. బియ్యం, కందిపప్పు, ఇతర సరుకులు భారీగా పెరిగాయి. ఇలా అయితే సామాన్యులమైన మేం ఎలా కొనగలం? ఏం తినగలం? ప్రభుత్వం ధరలను నియంత్రించాలి. చౌకదుకాణాల ద్వారా నాణ్యమైన సరుకులను తక్కువ ధరకు సరఫరా చేయాలి.

– బొడ్డు నరసింహారావు, వ్యవసాయ కూలి, మాచర్ల

శరన్నవరాత్రి మహోత్సవాల సావనీర్ ఆవిష్కరణ



దసరా ఉత్సవ సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న చీతిరాల, ఆర్యవైశ్య సంఘు పెద్దలు

కారెంపూడి: వైభవంగా దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని కారెంపూడి శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్షుడు చీతిరాల వెంకటకోటేశ్వరరావు పేర్కొన్నారు. అమ్మవారి ఆలయంలో ఆదివారం దసరా ఉత్సవాల సావనీర్‌ను చీతిరాల, ఆర్యవైశ్య సంఘు పెద్దలతో కలిసి ఆవిష్కరించారు. ఇదిలా ఉంటే పల్నాటి వీర్ల అంకాలమ్మ తల్లి ఆలయంలో ఉత్సవాలకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే ఈసారి పోలేరమ్మ తల్లి, పాత పాటేశ్వరమ్మ అమ్మవారి ఆలయాలలో కూడా దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహించాలని ఆదివారం నిర్వాహక కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించింది. కారెంపూడిలోని చారిత్రక ప్రసిద్ధి చెందిన చెన్నకేశవస్వామి ఆలయంలో, ఇతర ఆలయాలలో కూడా అమ్మవార్ల బొమ్మలు ఏర్పాటు చేసి శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహించడానికి ఆలయాల అర్చకులు దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు.

ఒత్తిళ్లతో కూడిన వృత్తి పోలీసు ఉద్యోగం



డాక్టర్ నాగరాజారెడ్డి, డాక్టర్ జ్యోతిని సత్కరిస్తున్న డీఎస్పీ హనుమంతురావు



రక్తపరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

- అవగాహనతో గుండె పదిలం
- సత్తెనపల్లి డీఎస్పీ ఎం.హనుమంతురావు

సత్తెనపల్లి: పోలీస్ వృత్తిలో ఒత్తిడి అధికంగా ఉంటుందని, అవగాహనతో గుండెను పదిలంగా చూసుకోవాలని సత్తెనపల్లి డీఎస్పీ మేదరమెట్ల హనుమంతరావు సిబ్బందికి సూచించారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ సహకారంతో స్థానిక అనన్య వైద్యశాల వైద్యుల ఆధ్వర్యంలో ఆదివారం సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులకు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ శిబిరాన్ని ప్రారంభించి, మాట్లాడారు. పోలీసులకు ఉచిత గుండె పరీక్షల వైద్య శిబిరం మొట్టమొదటిగా తన ఆధ్వర్యంలో జరగడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అడిగిన వెంటనే వైద్య సేవలు అందించిన అనన్య వైద్యశాల వైద్యులు డాక్టర్ చల్లా నాగరాజారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ నాగరాజారెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు 60 ఏళ్లు దాటిన వారికి మాత్రమే వచ్చే గుండె జబ్బులు వచ్చేవని, నేడు 20 ఏళ్లకే వస్తున్నాయన్నారు. కోవిడ్ అనంతరం ఈ పరిస్థితి మరింత అధికమైందన్నారు. ఇటీవల కాలంలో 20 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు వారే గుండె జబ్బులతో వైద్య శాలలను సంప్రదిస్తున్నారన్నారు. క్రమం తప్పకుండా వాకింగ్, యోగా, ధ్యానం వంటివి చేయాలన్నారు. ధూమపానం, మద్యపానం, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని 200 మంది పోలీస్ అధికారులు, కానిస్టేబుళ్లు, హోంగార్డ్‌లకు ఈసీజీ, ఎకో, టీఎంటీ, రక్త పరీక్షలు ఉచితంగా చేశారు. డాక్టర్ చల్లా నాగ రాజారెడ్డి, డెర్మటాలజిస్ట్ డాక్టర్ జ్యోతికి డీఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి, సత్కరించారు. డీఎస్పీ హనుమంతరావును వైద్యశాల బృందం సత్కరించింది. ఈ కార్యక్రమంలో సత్తెన పల్లి టౌన్ సీఐ బొప్పన బ్రహ్మయ్య, సత్తెనపల్లిరూరల్ సీఐ పోలూరి శ్రీనివాసరావు, పెదకూరపాడు సీఐ ప్రత్తిపాటి సురేష్, సత్తెనపల్లి టౌన్ ఎస్ఐలు ఎం.సంధ్యారాణి, పవన్‌కుమార్, సత్తెనపల్లిరూరల్ ఎస్ఐ అమినుద్దీన్, ఏఎస్ఐ సుబ్బా రావు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

స్కూల్ గేమ్స్‌లో సత్తా చాటిన విద్యార్థినులు



విద్యార్థినులతో హెచ్‌ఎం మాధవీలత, పీడీ శివ గోవర్ధన

సత్తెనపల్లి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నియోజకవర్గస్థాయి అథ్లెటిక్స్‌లో పట్టణంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. డిస్కస్ త్రోలో ఎం.దీపిక , 800 మీటర్ల పరుగు పందెంలో టి.మహాలక్ష్మి, 100 మీటర్ల రిలే పరుగు పందెంలో ఎస్.అక్షయ, వై.హనీశ్రీ,, కె.కల్పన, వి.మల్లికా, షాట్ పుట్‌లో ఎం.దీపిక, 400 మీటర్ల రిలే పరుగు పందెంలో ఎం.రాధా, టి.మహాలక్ష్మి, ఎం.దీపిక, పి.షారోన్ పుష్ప విజయం సాధించారు. జూనియర్ విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో ఐ.వైష్ణవి, 400 మీటర్ల పరుగు పందెంలో ఐ.వైష్ణవి, టి.హేమలత, 100 మీటర్ల పరుగు పందెంలో టి.హేమలత, 100 మీటర్ల రిలే పరుగు పందెంలో ఎం.వైష్ణవి, టి.మాధవి, టి.హేమలత ప్రథమ స్థానంలో నిలిచారు. విద్యార్థినులను హెచ్‌ఎం జె.మాధవీలత, వ్యాయామోపాధ్యాయులు కాకుమాను సునీత, సీహెచ్ శివ గోవర్ధన, పి.శాస్త్రి, ఉపాధ్యాయునులు ఆదివారం ప్రత్యేకంగా అభినందించారు.

పీఆర్సీ కమిషన్ చైర్మన్‌ను నియమించాలి: ఎస్టీయూ



చిలకలూరిపేట: 12వ పీఆర్సీ కమిషన్ చైర్మన్‌ను వెంటనే నియమించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె. కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. సంఘం ప్రాంతీయ శాఖల సమావేశం పట్టణంలోని కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ దసరా పండుగ కానుకగా 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. దీంతో పాటు పెండింగ్ బకాయిలపై ప్రభుత్వం దృష్టి సారించాలని విన్నవించారు. రాష్ట్ర డైరీ కమిటీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఏడాది నుంచి స్కూల్ మేనేజ్‌మెంట్ గ్రాంట్‌ను విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులపై యాప్‌ల భారం తగ్గించి, బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘ నాయకులు వినుకొండ అక్కయ్య, మేకల కోటేశ్వరరావు, వడ్లాన జయప్రకాశ్, మక్బుల్ బాషా, దుర్గాప్రసాద్, జి. కోటేశ్వరరావు, సతీష్, మస్తాన్‌వలి, నాగుర్‌వలి పాల్గొన్నారు.

నిత్యావసరాలు, దుప్పట్లు పంపిణీ



వరద బాధితులకు నిత్యవసరాలు, దుప్పట్లు పంపిణీ

సత్తెనపల్లి: విజయవాడలోని సింగ్ నగర్, రాజీవ్ నగర్, వివిధ ప్రాంతాల్లో వరద ముంపు బారిన పడ్డ కుటుంబాలకు చేయూతనందించేందుకు హెల్ప్ ఫౌండేషన్ బృందం ముందుకొచ్చింది. హైదరాబాద్ ఎస్‌ఆర్‌డీజే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేమూరి రాధారాణి సూచనలతో పిల్లలు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం విరాళాలు సేకరించారు. ఆదివారం బాధితులకు ఆహార పొట్లాలు, నిత్యావసర వస్తువులు, కూరగాయలు, చిన్న పిల్లలకు ఆహార పదార్థాలు, వృద్ధులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర సిటీ స్మాల్ కాజెస్ కోర్టు సూపరిండెంట్ పీవీపీ అంజనీ కుమారి బాధితులకు వాటిని అందజేశారు. ఆర్థిక సహకారాన్ని అందచేసిన ఎస్ఆర్‌డీజే స్కూల్ యాజమాన్యానికి, వాటిని అందజేయడంలో ముఖ్య భూమిక పోషించిన హెల్ప్ ఫౌండేషన్ (సత్తెనపల్లి) వారికి అభినందనలు తెలిపారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచర్ల బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

జాషువా కళా సమితి 29వ వార్షికోత్సవాలు



సన్మాన గ్రహీతలు

క్రోసూరు: సత్తెనపల్లి జాషువా కళా సమితి సమాఖ్య 29 వార్షికోత్సవాలు, గుర్రం జాషువ జయంతి వేడుకల కార్యక్రమం స్థానిక జై భారత్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం రాత్రి నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏపీఆర్ఐఈసీ సెక్రటరీ రాసంసెట్టి నరసింహారావు పాల్గొన్నారు. సమాఖ్య అధ్యక్షుడు ముట్లూరి వెంకయ్య అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథులుగా డైట్ కాలేజి ప్రిన్స్‌పల్ ఎన్.విక్టర్ రవిసాగర్, సాహితీ వేత్త ఊటుకూరు వరప్రసాద్ పాల్గొన్నారు. ఆత్మీయ అతిథులు ఎంఈవో ఏకుల ప్రసాదరావు, ఎంఈవో 2 గణేష్ , వివిధ రంగాల్లో సేవలందించిన మన్నెం శ్రీనివాసరావు, శిఖా శ్యాంసన్, అనుమోల పూర్ణచంద్రరావు, రాయిరాంరెడ్డి, ముత్యాల తిరుమల రెడ్డిని ఘనంగా సత్కరించారు. స్కూల్ డైరక్టర్ జైనేంద్రరెడ్డి, ఉపాధ్యాయులు సురేష్, ఎంఈవో ఏకుల ప్రసాదరావు, ఎంఈవో 2 గణేష్ పాల్గొన్నారు.

మనస్సులో ప్రశాంతతతోనే గుండె పదిలం

- ప్రస్తుత, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ చదలవాడ, డాక్టర్ గోపిరెడ్డి
- మహాత్మాగాంధీ హాస్పిటల్ ఆధ్వర్యంలో హార్ట్‌డే వేడుకలు
- స్టేడియంలో 5కే వాక్‌కు పచ్చ జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ
- లాటరీలో విజేతలైన వారికి రూ.40వేలు విలువైన సైకిళ్లు అందజేత



నరసరావుపేటలో నిర్వహించిన 5కే వాక్‌లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, డాక్టర్ కారసాని

నరసరావుపేట: మనస్సు ప్రశాంతంగా ఉంటేనే గుండె పదిలంగా ఉంటుందని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక మహాత్మాగాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సత్తెనపల్లిరోడ్డులోని కోడెల శివప్రసాదరావు స్టేడియం నుంచి చేపట్టిన 5కేవాక్‌కు ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ హాజరయ్యారు. బెలూన్లు గాలిలోకి వదిలి పచ్చజెండా ఊపి ఐదు కిలోమీటర్ల నడకను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజూ కనీసంగా పావుగంటసేపు అయినా నడక సాగిస్తేనే గుండె సక్రంగా పనిచేస్తుందని, మానసిక ఒత్తిళ్లకు దూరంగా ఉండొచ్చని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నడవటం అంటే గుండెను నడిపించటమేనని, ప్రతి ఒక్కరూ విధిగా గంటపాటు వాకింగ్ చేయాలని సూచించారు.డాక్టర్ కారసాని మాట్లాడుతూ గుండె జబ్బుల గురించి అవగాహన కల్పించటమే ఈ కార్యక్రమ ఉద్దేశమని తెలిపారు. వందలాది మంది డాక్టర్లు, వైద్య సిబ్బంది, పట్టణ పుర ప్రముఖులు, వ్యాపారులు, పుర ప్రజలు, యువతీ యువకులతో స్టేడియం నుంచి ప్రారంభమైన వాక్ బరంపేట బైపాస్ రోడ్డు, పెద్దచెరువు మీదుగా పల్నాడు రోడ్డుకు చేరుకొంది. అక్కడ నుంచి గడియారం స్తంభం మీదుగా శివునిబొమ్మసెంటర్, మెయిన్ రోడ్డు, మల్లమ్మసెంటర్ నుంచి సత్తెనపల్లి రోడ్డు మీదుగా మళ్లీ స్టేడియానికి చేరుకుంది. అక్కడ గుండెజబ్బులకు గురైన వ్యక్తులను అత్యవసరం చేసే సీపీఆర్ చికిత్సతో పాటు రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్, మద్యం తదితర అంశాలపై పలువురు డాక్టర్లు ప్రజలకు వివరించారు. ముందుగా కార్యక్రమంలో పాల్గొనే వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్న నంబర్ల ఆధారంగా లాటరీ నిర్వహించి పురుషులు, స్త్రీలకు రూ.40వేలు విలువైన నాలుగు సైకిళ్లను విజే తలకు అందజేశారు. వాక్‌లో పాల్గొన్న కేర్ విద్యాసంస్థ కోటిరెడ్డి స్వల్ప అస్వస్థతకు గురికావడంతో ఆయన్ను ఆంబులెన్స్ ద్వారా హాస్పిటల్‌కు తరలించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, ఈఎం. స్వామి, మున్సిపల్ మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, పొన్నపాటి ఈశ్వరరెడ్డి, డాక్టర్లు రాంప్రసాద్, సి.గౌతమి, లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, శాఖమూరి బాజీబాబు, నాగప్రియాంక, నాగేశ్వరరావు, పాలూరి శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు డాక్టర్లు, కళాశాల ప్రతినిధులు, యువతీ యువకులు పాల్గొన్నారు.



వినుకొండలో జరిగిన 2కే వాక్‌లో పాల్గొన్న వైద్యులు, పట్టణ ప్రముఖులు

2కే వాక్‌కు స్పందన

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని శ్రీదత్త హాస్పిటల్ ప్రముఖ గుండె వైద్యులు గార్లపాటి కృష్ణకాంత్ ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2కే వాక్‌ను నిర్వహించారు. పట్టణ ప్రముఖులు, ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన నడక స్తూపం సెంటర్, ఏనుగుపాలెం రోడ్డు మీదుగా హాస్పిటల్ వరకు కొనసాగింది. అనంతరం ఏర్పాటు చేసిన సభలో గుండె ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజూ నడకతో పాటు యోగా, ధ్యానం చేయడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని తెలిపారు. గుండె పనితీరు, స్ట్రోక్ లక్షణాలు, నివారణ చర్యలు గురించి డాక్టర్లు గార్లపాటి కృష్ణకాంత్, గార్లపాటి జ్ఞానేశ్వరి వివరించారు. పలువురి సందేహాల్ని వైద్యులు నివృత్తి చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు పూర్ణిమ, అన్న మణికంత సురేష్, వినుకొండ ఐఎంఏ చాప్టర్ అధ్యక్షులు డాక్టర్ ఎల్.ఎస్.రావు, డాక్టర్ ఆనంద్‌కుమార్, డాక్టర్ ప్రసన్న పాల్గొన్నారు.

బాక్సింగ్ జిల్లా జట్ల ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో సెలక్టర్లు

చిలకలూరిపేట: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్ -17, అండర్ -19 బాలబాలికల బాక్సింగ్ జట్ల ఎంపిక ఏఎంజీ హైస్కూల్‌లో ఆదివారం జరిగింది. పోటీల్ని ఏఎంజీ డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ మహంతి, పట్టణ ఎస్ఐ చెన్నకేశవులు ప్రారంభించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి మొత్తం 190 మంది విద్యార్థులు ఈ ఎంపికలో పాల్గొన్నారు. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఏఎంజీ హైస్కూల్ హెచ్ఎం కె. కృపాదానం, బాక్సింగ్ కోచ్ విశ్వనాథ్, పీఈటీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్‌మస్తాన్, జోన్ అధ్యక్షుడు ఖాసింబుడే పాల్గొన్నారు.

అండర్–17 బాలికల జట్టు

టి. నందిని, టి. మానస, పి. కీర్తన, పి.కీర్తి, సీహెచ్.శ్యామ్‌శరణ్య, బి. శీజల్, టి.గౌతమి, ఎ.జీవిత, కె. లాస్య, వి.కాత్యాయని, ఆర్. అమృత, డి. ధనూజ, ఎం. జయబ్.

అండర్–17 బాలుర జట్టు

యు.హేమంత్‌కుమార్, సీహెచ్. మణికంత, కె.మహేష్‌నాయక్, షేక్ వజీమ్, టి. చరణ్‌తేజ, షేక్ సుభాని, జి. యహోషువా, జె.ఇమ్మాన్యుయేల్, వై. నితిన్‌రెడ్డి, డి.నందకుమార్, ఎస్‌కె. సుభాని, జె. రామారావు, జి. కనీషిక్, డి. హనుమానాయక్.

అండర్–19 బాలికల జట్టు

జి. సురేఖగ్రేస్, టి. అభినయ, షేక్ సల్మా, కె. సుష్మ, ఎ. బ్లెస్సీ, జె. హెమీమా, డి. అమృతమయి, జి. రేణుక, వి. సాధన, పి. శిరీష, ఎ. ఇందిరా ప్రియదర్శిని, పి. చంద్రిక.

అండర్–19 బాలుర జట్టు

కార్తిక్, షేక్ బాషిత్, చరణ్‌రెడ్డి, సందీప్, అరవింద్, చిన్న గోపి, కళ్యాణ్ బాబు, అజయ్‌నాయక్

బ్రాహ్మణులకు ఇచ్చిన వాగ్దానాలు అమలుచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శివకృష్ణ ప్రసాద్

నరసరావుపేట ఈస్ట్: ఎన్నికల సమయంలో బ్రాహ్మణులకు ఇచ్చిన వాగ్దానాలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ పల్నాడు జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య జిల్లా కార్యవర్గ సమావేశం తీర్మానించింది. ప్రకాష్‌నగర్‌లోని సమాఖ్య కార్యాలయంలో ఆదివారం అధ్యక్షుడు ముత్తనపల్లి శివకృష్ణప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో జిల్లా పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి సమాఖ్య ప్రతినిధులు హాజరయ్యారు. బ్రాహ్మణులకు అన్ని రంగాలలోనూ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. దేవాలయాలు, బ్రాహ్మణులపై జరుగుతున్న దాడుల్ని అరికట్టేందుకు ప్రత్యేక చట్టాల్ని రూపొందించాలని కోరారు. కార్పొరేషన్‌లో కుంటుపడిన పథకాలను కొనసాగించాలని, రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ తీర్మానించారు. ప్రతి నియోజకవర్గంలో బ్రాహ్మణ భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.